***RELEASED FROM***

***CPI(M) State Office***
H.No. 27-28-12, Yamalavari Street,
Governor Pet, Vijayawada -2
PH 0866 - 2577202, Fax : 0866-2577203.
E-mail: cpimap@gmail.com

# వామపక్ష పార్టీలు

**శ్రీయుత వై.యస్. జగన్మోహన్‌రెడ్డి గారికి,** **విజయవాడ,**
గౌరవ ముఖ్యమంత్రి, **తేది : 07.02.2022.**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము,
ఆమరావతి.

**వామపక్ష పార్టీలు ఈ రోజు ముఖ్యమంత్రి గారికి వ్రాసిన లేఖను ప్రచురణార్థం పంపుతున్నాము - జె.ప్రభాకర్, ఆఫీసు కార్యదర్శి.**

**విషయం:- పిఆర్‌సి అంశంపై మరోమారు చర్చలు జరిపి ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు సమగ్రంగా పరిష్కరించేందుకు చర్యలు కోరుతూ...**

ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నేతలతో మీరు చర్చలు జరిపిన మీదట 23% ఫిట్‌మెంట్‌ను ప్రకటించి, మిగిలిన అంశాలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమక్షంలో చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని చెప్పారు. కాని అందుకు భిన్నంగా రాష్ట్ర ప్రభుత్వం హడావుడిగా పిఆర్‌సి జివోలను విడుదల చేసిన మీదట రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల జెఎసి ఆందోళన బాటపట్టాయి. అందులో భాగంగా ఫిబ్రవరి 3వ తేదీన జెఎసి ఆధ్వర్యంలో విజయవాడలో భారీ ఎత్తున ర్యాలీ జరిపారు. ఆ తదుపరి రాష్ట్ర మంత్రుల కమిటీతో జెఎసి మరోమారు చర్చలు జరిపింది. ఆ చర్చలలో జెఎసి ప్రతినిధులు ఏకపక్షంగా అటు ఉపాధ్యాయులు, ఉద్యోగుల అభిప్రాయాలు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ప్రధాన సమస్యలు పరిష్కారం కాకుండానే ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నారు. అత్యధిక శాతం మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది, పెన్షనర్లు ఈ ఒప్పందంతో విబేధిస్తున్నట్లు, అసంతృప్తితో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఉపాధ్యాయులు నిరసన కార్యక్రమాలకు పూనుకున్నారు.

కాంట్రాక్ట్ కార్మికులు ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు వ్యక్తం చేస్తుంటే పలుచోట్ల అరెస్టులు, గృహనిర్బంధాలు చేశారు. ప్రభుత్వ ఈ వైఖరి సమస్య పరిష్కారానికి దోహదపడదు. ఇటువంటి చర్యలను ప్రభుత్వం విరమించుకోవాలి.

ఇలాంటి నేపథ్యంలో పిఆర్‌సి చర్చలు ముగించామనే అభిప్రాయానికి రాకుండా, మరోమారు పిఆర్‌సి అంశంపై ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో చర్చలను పునరుద్ధరించాలని పలు ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు కోరుతున్నందున తిరిగి చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాము.

**(వి.శ్రీనివాసరావు)** సిపిఐ(యం)

Ramakrishna
**(కె.రామకృష్ణ)** సిపిఐ

**(వై.సాంబశివరావు)** సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

J. Kishore Babu
**(జాస్తి కిషోర్‌బాబు)** సిపిఐ(యంఎల్)

**(కాటం నాగభూషణం)** యంసిపిఐ(యు)

**(యన్.మూర్తి)** సిపిఐ(యంఎల్) లిబరేషన్

Ch. Venkateswarlu
**(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)** సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ

**(బి.ఎస్. అమర్‌నాథ్)** యస్‌యుసిఐ(సి)

**(పి.వి.సుందరరామరాజు)** ఫార్వర్డ్‌బ్లాక్

**(జానకి రాములు)** రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ